మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట

# చిట్టెం నర్సిరెడ్డి ఆశయాలు కొనసాగిస్తాం

- ధన్వాడలో తన తండ్రి విగ్రహం వద్ద నివాళులర్పించిన ఎంపీ డీకే అరుణ
- పాల్గొన్న ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 15 ప్రభాతవార్త :** తన తండ్రి చిట్టెం నర్సి రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ పునరుద్ఘాటించారు. తన సోదరుడు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, నర్సి రెడ్డి వారసులతో కలిసి నారాయణపేట జిల్లా ధన్వాడలోని తన తండ్రి చిట్టెం నర్సి రెడ్డి సోదరుడు చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డి సమాధుల వద్ద పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించారు. ఎంపి స్వయంగా కుటుంబ సభ్యులతో కలిసి భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా చిట్టెం నర్సి రెడ్డి సేవలను జిల్లా ప్రజలు స్మరించుకున్నారు.

**ఒకే వేదికపై..**

నర్సి రెడ్డి రాజకీయ వారసులుగా వివిధ పార్టీలలో ఉన్నప్పటికి నర్సి రెడ్డి వర్ధంతి రోజున ఒకే వేదిక పంచుకోవడంతో ధన్వాడలో పండగ వాతావరణం నెలకొంది. నర్సి రెడ్డి బంగ్లాకు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చారు. పార్టీలకతీతంగా నర్సి రెడ్డి విగ్రహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు.



కోడలు, తమ్ముడు ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి,కుటుంబ సభ్యులతో ఎంపీ డీకే అరుణ



ఐడిఓసి కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ప్రీతమ్,ఎమ్మెల్యే మేఘారెడ్డి,కలెక్టర్, ఎస్పీ

# ఇందిరమ్మ ఇల్లు కల నెరవేరుస్తాం

- ఇచ్చిన మాట ప్రకారమే ఉచిత విద్యుత్, రుణమాఫీ
- రాష్ట్ర షెడ్యూల్డు కులాలు , సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రీతమ్
- పాల్గొన్న కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే మేఘారెడ్డి , మున్సిపల్ చైర్మన్ మహేష్

**వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 15 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాలు సహకార అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ ప్రీతమ్ అన్నారు. గురువారం వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రీతమ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ ఆర్ గిరిధర్, స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డితో కలిసి జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుంది ప్రజాప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారం లోకి వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించిందన్నారు. ఇందిరమ్మ గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో ఆడపడుచులు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులో చిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. మహిళలు పైసా ఖర్చు లేకుండా రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ఉచితం గా ప్రయాణించే సౌలభ్యం ఈ పథకం ద్వారా లభిస్తోంన్నారు. వనపర్తి జిల్లాలో ఇప్పటివరకూ 81 లక్షల 48వేల మంది మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయడంతో పాటు, ఈ పథకం కింద పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో, రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలుచేస్తున్నాం. ఈ పథకం వల్ల వనపర్తి జిల్లాలో 6,824 మంది పేదలు చికిత్సలు పొందగలిగారు. నిరుపేదలు ప్రతి ఒక్కరికి సొంత ఇంటికల నిజం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఇందిరమ్మ ఇళ్ళ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తోంది. ఈ పథకం కింద ఈ ఒక్క సంవత్సరంలోనే 4 లక్షల 50 వేల గృహాలు నిర్మించ తలపెట్టాం. ఈ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలు నిర్మించడం జరుగుతుంది. నానాటికి పెరుగుతున్న ధరల ప్రభావం పేద ప్రజల పై పడరాదన్న సంకల్పంతో మహాలక్ష్మి పథకం కింద కేవలం 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ పథకం కింద వనపర్తి జిల్లాలో 74,918 మందికి లబ్ధి చేకూరుతోందన్నారు. ఇప్పటి వరకు 37,373 మంది వినియోగదారులకు 37373 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగింది. దీనికి గాను ప్రభుత్వం 103.0 లక్షల సబ్సిడీ అందించింది. గృహజ్యోతి కార్యక్రమం కింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తోంది. వనపర్తి జిల్లాలో ఇప్పటికి వరకూ 73,475 మందికి జీరో బిల్లులు జారీచేయడం జరిగింది. మొత్తం 1,27,295 కుటుంబాలకు ఈ పథకంతో లబ్ధి చేకూరుతోంది. ఈ పథకం కింద ఇప్పటివరకు ప్రభుత్వం 18,94,602 రూపాయలు సబ్సిడి అందజేసింది. దేశంలో ఎన్నడూ జరగని రీతిలో, ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల వరకూ రైతులు రుణమాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద మొత్తం 41,780 మంది రైతన్నలకు 28,30,45,345 రూపాయల రుణమాఫీ జరిగింది. ఈ పథకంలో భాగంగా జిల్లా యాసంగి 2023-24 సీజన్ కు సంబంధించి ఇప్పటివరకు ఒక లక్ష 74,993 మంది రైతులకు ఎకరాకు ఐదు వేలు చొప్పున 180 కోట్ల 50 లక్షల 80 వేల 540 రూపాయలు వారి ఖాతాలలో జమ చేయడం జరిగింది. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ లో భాగంగా జిల్లాలో పండ్ల తోటల పెంపకంను గణనీయంగా పెంచే దిశగా 515 హెక్టార్లకు గాను 38 లక్షల 10 వేల రూపాయల రాయితీ -మిగతా2లో..

# పారదర్శకంగా ప్రజాపాలన

- స్వేచ్ఛ, సమానత్వం, సమన్యాయంతో పాలన
- ఆరు గ్యారంటీల అమలుకు కంకణబద్ధులై ఉన్నాం
- మహబూబ్‌నగర్ పరేడ్ గ్రౌండ్ 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉత్తమ సేవలకు అవార్డులు



ప్రసంగిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 15 ప్రభాతవార్త :** ప్రజలకు పారదర్శక పాలన, అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజక న్యాయం అందించేలా తమ ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తున్నదని రాష్ట్ర ఎక్సైజ్ సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి సందేశం ఇస్తూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు తమ ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేసేందుకు కంకణం కట్టుకున్నదని తెలిపారు. ఇందులో భాగంగా మహాలక్ష్మి పథకం కింద రూ. 83.33 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, దీని ద్వారా ఆర్టీసికి రూ. 40.32 కోట్ల లబ్ది చేకూరిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా జిల్లాలో 4 లక్షల 50 వేల గృహాలు నిర్మించనున్నామని, ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు నిర్మించనున్నామని తెలిపారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని పట్టణ ప్రాంతాలలో 10, గ్రామీణ ప్రాంతాలలో 44 ప్రజాపాలన సేవా కేంద్రాలు నడుస్తున్నాయని మంత్రి వెల్లడించారు. రూ. 500కే గ్యాస్ సిలిండర్ పథకం కింద అర్హులైన ఒక లక్ష 9 వేల 682 మంది లబ్ధిదారులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. గృహజ్యోతి పథకం కింద 1,19,834 మందికి జీరో బిల్లులు జారీ చేయడం జరిగిందని, ఈ పథకం కింద వీరందరికి లబ్ధి చేకూరిందని, తద్వారా ప్రభుత్వం రూ. 9.02 కోట్ల సబ్సిడి ఇస్తున్నదని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా పథకాన్ని రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు పరిమితి పెంచడం జరిగిందని, ఈ పథకం కింద 89 వేల 497 మంది శస్త్ర చికిత్సలు చేయించుకుని లబ్ధి పొందారని, ఇందుకుగాను ప్రభుత్వం రూ. 197.87 కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన వెల్లడించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలోని 624 పాఠశాలల్లో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో చదువుతున్న 71 వేల 689 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేశామని ఆయన పేర్కొన్నారు. రైతు పంట రుణమాఫీలో భాగంగా మొదటి విడత రూ. 42.291 మంది రైతులకు రూ. 232 కోట్లు, రెండవ విడత రూ. 22 వేల 148 మంది రైతులకు రూ 218 కోట్ల రుణమాఫీ చేసినట్లు వెల్లడించారు. దీంతోపాటు, వ్యవసాయ అనుబంధ రంగాలు, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, మహిళా సంక్షేమం, క్రీడలు, ఎక్సైజ్, రహదారులు శాఖల ద్వారా పలు పథకాల కింద ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేయడం జరుగు తున్నదని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన మహోత్సవం, స్వచ్ఛదనం, పచ్చదనం కింద జిల్లాలో అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అంతేకాక ఆయా శాఖల అభివృద్ధిని తెలియజేసే విధంగా రూపొం దించిన శకటాలు, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శ నలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్ మోహన్‌రావు, మహబూబ్‌నగర్, దేవరకద్ర ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



స్టాళ్లను సందర్శిస్తున్న మంత్రి జూపల్లి,ఎమ్మెల్యేలు యెన్నం, జిఎంఆర్,కలెక్టర్ విజయేంద్రబోయి, ఎస్పీ జానకీ,ఆనంద్‌గౌడ్



జెండకు సెల్యూట్ చేస్తున్న ఎంపీ డీకే అరుణ, ఎస్పీ జానకి



# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

**ఆత్మకూరులో విషాద ఛాయలు**

**ఆత్మకూర్, ఆగష్టు 15 ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులు గురువారం శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆత్మకూర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆత్మకూరులోని బీసీ కాలనీకి చెందిన ఒకే కుటుంబానికి చెందిన 15 మంది బుధవారం ఉదయం యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వెళ్లి గురువారం సాయంత్రం తిరిగి వస్తుండగా శంషాబాద్ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురికావడంతో తాజు (35), వరాలు (28), అర్చన (20) అక్కడికక్కడే మృతి చెందడంతో మిగతా వారికి తీవ్ర గాయాలు కాగా హైదరాబాదులోని నిమ్స్ పత్రిక తరలించినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు. బీసీ కాలనీకి చెందిన ముగ్గురు దుర్మరణం పాలు కావడంతో ఆత్మకూరులో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతి చెందిన తాజకు భార్య ఇద్దరు కుమారులు ఉండగా వరాలుకు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. అర్చనకు వివాహనమైనట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఆటోను ఢీకొన్న లారీ : ఒకరు మృతి

**17 మందికి తీవ్ర గాయాలు**

**ఇటిక్యాల ఆగష్టు 15 ప్రభాతవార్త :** ఉండవెల్లి మండల పరిధిలోని 44 వ నంబర్ జాతీయ రహదారి పై ఆటోను లారీ ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందగా మరో 17 మందికి గాయాలు తగిలిన సంఘటన గురువారం ఉదయం చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. ముందు వెళ్తున్న ఆటోను లారీ ఢీకొట్టడంతో లక్ష్మీదేవి అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. మరో ముగ్గరి పరిస్థితి విషయంగా ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి అంబులెన్స్‌లో తరలించారు. కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా తాండ్రపాడు గ్రామానికి చెందిన మహిళా కూలీలు ఉండవెల్లి మండలం కంచుపాడు గ్రామానికి రోజు వ్యవసాయ కూలీ పనులకు వస్తుంటారు. ఈక్రమంలో ప్రమాదం చోటుచేసుకున్నది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

# స్వాతంత్ర్య సమరయోధుల నుంచి యువత స్ఫూర్తిపొందాలి

- భవిష్యత్తు తరాల కోసం తమ జీవితాలను త్యాగం చేశారు
- నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 15 ప్రభాతవార్త:** 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల నుంచి యువత స్ఫూర్తి పొందాలని, తద్వారా నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఆకాంక్షించారు. ఆ మహనీయుల కృషి చేసింది వారి కోసం కాదని, భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసమని కలెక్టర్ అన్నారు. వివక్షలకు తావులేని సమాజ నిర్మాణమే వారికి మనం అందించే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అభివృద్ధి, పునరాంకితమవుదామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందేలా అధికార యంత్రాంగం కృషి చేయాలన్నారు. మహనీయుల కృషి పోరాట త్యాగ ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని, మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడపటానికి తమ వంతు కృషి చేస్తూ ముందుకు నడవాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామరావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

# సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు ఎ.పి జితేందర్ రెడ్డి
- ఉత్సాహంగా సాంస్కృతిక ప్రదర్శనలు

**గద్వాల ప్రతినిధి ,ఆగష్టు 15 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కారంలో ముందుందని, ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దా నాల మేరకు అభయాహస్తం హామీలను ఒక్కొ క్కటిగా అధికారంలోకి వచ్చిప 48 గంటల నుంచే అమలు, చేయడం ప్రారంభించిందని జితేందర్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఆడపడుచులకు,ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందాని, జోగులాంబ గద్వాల జిల్లాలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పండుగ వాతావరణంలో స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాలు కొనసాగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎ.పి జితేందర్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పుర ప్రముఖులను, అధికారి అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, జిల్లాలో సాధించిన ప్రగతిని ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ, ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఆడపడుచులకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందాని, జోగులాంబ గద్వాల జిల్లాలో ఇప్పటివరకూ 86లక్షల 32వేల 171 మంది మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్నికి అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా, 5లక్షల నుండి 10లక్షల రూపాయల వైద్య పరిమితి పెంచడం వల్ల జోగులాంబ గద్వాల జిల్లాలో 3,830 మంది పేదలు చికిత్సలు పొందగలిగారని అన్నారు. నిరుపేదలైన ప్రతి ఒక్కరికీ సొంత ఇంటికల నిజం చేయాలని ఇందిరమ్మ ఇళ్ళ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తోందని,ఈ పథకం క్రింద 4 లక్షల 50 వేల గృహాలు నిర్మాణాలకు గాను,ప్రతి నియోజకవర్గంలో 3500 గృహాలు నిర్మించడం జరుగుతుందన్నారు. మహాలక్ష్మి పథకం కింద కేవలం 500 రూపాయలకే వంట గ్యాస్ సరఫరా చేసే కార్యక్రమం చేపడుతోందని, దీని వల్ల జిల్లాలో 87751 మందికి లబ్ధిచేకూరుతోందని, ఇప్పటివరకు 48683 మంది వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగిందని దీనికి గాను ప్రభుత్వం 1 కోటి 29 లక్షల 72 వేల రూపాయల సబ్సిడీ అందించబడుతోందని అన్నారు. గృహజ్యోతి కార్యక్రమం కింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ఉచిత విద్యుత్ సరఫరా అందిస్తుందని, జిల్లాలో ఇప్పటి వరకు 1 లక్ష 40 వేల 440 జీరో బిల్లులు జారీ చేయబడ్డాయని మొత్తం 76358 కుటుంబాలకు లబ్ధిచేకూరుతోందని, ఈ పథకం కింద ఇప్పటి వరకు ప్రభుత్వం 3 కోట్ల 67 లక్షల 68 వేల రూపాయలను సబ్సిడీ అందజేసిందని అన్నారు. దేశంలో ఎన్నడూ జరగని రీతిలో ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయలు వరకు రైతుల రుణమాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని, జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద మొత్తం 41638 మంది రైతన్నలకు 318 కోట్ల 83 లక్షల రూపాయల రుణమాఫీ జరిగిందని అన్నారు. ఐడిఓసిలో పథకావిష్కరణ గావించిన కలెక్టర్ బి.యం.సంతోష్ అంతకుముందు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా అధికారులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమర యోధులకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లురవి, కలెక్టర్ బి.యం.సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూరు ఎమ్మెల్యే విజయుడు, అదనపు కలెక్టర్లు నర్సింగరావు, శ్రీనివాసరావు, ఆర్‌డిఓ రామ్ చందర్, ఏఓ వీరభద్రప్ప, అడిషనల్ ఎస్పీ గుణశేఖర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఢిల్లీలో ప్రత్యేక ప్రభుత్వ ప్రతినిధి జితేందర్ రెడ్డిని స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి



జాతీయ జెండాకు వందనం చేస్తున్న జితేందర్ రెడ్డి, ఎంపీ డా.మల్లురవి, కలెక్టర్, ఎస్పీ,ఎమ్మెల్యే లు



హెల్మెట్ ధరించి బుల్లెట్ నడుపుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ విధిగా ధరించాలి
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, ఆగష్టు 15 ప్రభాతవార్త:** వాహనాలు నడిపే సమయంలో రోడ్డు భద్రత నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మానవతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రమాదాల నివారణకు అవగాహన కల్పించేందుకు కల్వకుర్తిలో బుల్లెట్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి జెండా ఊపి ర్యాలీని -మిగతా2లో..

## జితేందర్ రెడ్డి కి ఘన స్వాగతం

గద్వాల ఆగష్టు 15,ప్రభాతవార్త: గద్వాలలోని 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా పరేడ్ గ్రౌండ్స్ జరగబోయే జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారులు, ప్రత్యేక ప్రతినిధి సలహాదారులు, ప్రత్యేక ప్రతినిధి ఎ.పి జితేందర్ రెడ్డి విచ్చేసిన సందర్భంగా జమ్మిచేడు దగ్గర మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ బి.యస్ కేశవ్ లు వారికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఘనస్వాగతం పలికారు.

## బృంగి రామకృష్ణకు రాష్ట్రపతి విశిష్ట సేవా పతకం

**కల్వకుర్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** కల్వకుర్తి వాసి బృంగి రామకృష్ణ పోలీస్ ఉద్యోగంలో చేసిన సేవలను గుర్తించి 2022లో రాష్ట్రపతి విశిష్ట సేవా పతకానికి ఎంపికయ్యారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా బృంగి రామకృష్ణ రాష్ట్రపతి విశిష్ట సేవా ప్రశంస పత్రంతో మెడల్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాంత వాసికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకానికి ఎంపిక కావడం చాలా సంతోషమన్నారు. పోలీస్ ఉద్యోగంలో ఎలాంటి తార తామ్యాలకు తావు లేకుండా పనిచేసి మరిన్ని సేవా పతకాలను పొందాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రపతి విశిష్ట సేవా పతకం అందుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని యూసుఫ్‌గూడ బెటాలియన్‌లో ఉన్నత స్థాయిలో విధులు నిర్వహిస్తున్న హర్షం వ్యక్తం చేశారు.

## ర్యాంకర్లకు నగదు ప్రోత్సాహకం

వీపనగండ్ల ఆగష్టు 15 ప్రభాతవార్త : మండలంలోని కల్వరాల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల నందు 2024 పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన వినోద్ కుమార్, ఆర్ గౌతమ్, ఎండి తహిమిన్ లకు ఆ గ్రామానికి చెందిన డి సుధర్మారెడ్డి, జి వెంకటరాజయ్య కలిసి స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా వారికి రూ.15వేల అందజేశారు. వచ్చే యేడాది కూడా ఇదే విధంగా నగదు ప్రోత్సాహకం అందజేస్తామన్నారు.

## పాఠశాలకు ప్రింటర్, ఫైర్ సేఫ్టీ సిలిండర్ బహుకరణ

**కొత్తకోట ఆగష్టు 15 ప్రభాతవార్త :** మదనపురం మండల పరిధిలోని దుప్పల్లి జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల 1998, 99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు గురువారం 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలకు కంప్యూటర్ ప్రింటర్, ఫైర్ సేఫ్టీ సిలిండర్ ను పూర్వ విద్యార్థులు మహిపాల్ రెడ్డి, పురేందర్, ప్రవీణ్ కుమార్, ప్రకాష్ చేతుల మీదుగా పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ గుప్తాకు బహుమతిగా అందజేశారు. అనంతరం సీనియర్ ఉపాధ్యాయులు మూలె ఆంజనేయులు చేతుల మీదుగా మిత్ర బృందాన్ని పాఠశాల ఉపాధ్యాయులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ రాజు, తిరుపతయ్య, పాండురంగ, శ్రీనివాసులు, నాగేష్, ఇషాక్ పాషా, పూర్వ విద్యార్థులు రమేష్ శెట్టి, దాసు, రఫిక్, రవికుమార్, సత్తన్న, కరుణాకర్, విష్ణువర్ధన్, పాల్గొన్నారు.

## ఉత్తమ సిసిగా మాధవస్వామి

**వీపనగండ్ల,ఆగష్టు 15 ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల మహిళ సమైక్య వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న మాధవస్వామి సిసి కి 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఉత్తమ సిసిగా ఆయనకు కలెక్టర్ ఎంపిక చేసినట్లు సమైక్య ఏపీఓ బిచ్చన్న తెలిపారు గురువారం నాడు వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమం సందర్భంగా ఆయనకు ఈ ప్రశంసా పత్రం అవార్డును తెలంగాణ రాష్ట్ర షెడ్యూలు కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ ప్రీతం చేతుల మీదుగా ఆయనకు అందజేసినట్లు ఏపీఎం బిచ్చన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా ఎస్పీ ఆర్ గిరిధర్ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తో కలిసి ఈ ప్రశంసా పత్రం అందుకున్నట్లు ఆయన తెలిపారు. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గాను తూముకుంట బొల్లారం కొర్లకుంట సంగినేని పల్లి గ్రామాల మహిళలకు బ్యాంకు లింకేజి టార్గెట్ ను 90 శాతం పూర్తి చేసినందుకు స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఆయనకు ఉత్తమ సిసిగా ప్రసాంశ పత్రాన్ని ఎన్ ప్రీతం చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.

## యువనేత నారాయణ నాయక్ ఉదారత్వం

**రాజాపూర్,ఆగష్టు 15 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తన ఉదారత్వం చాటుకున్నాడు. తన గ్రామ పాఠశాలతో పాటు మండలంలోని రంగారెడ్డిగూడ, గుండ్లపొట్లపల్లి గ్రామ పాఠశాలకు తనవంతు సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. గురువారం యూత్ కాంగ్రెస్ రాజాపూర్ మండల ప్రధాన కార్యదర్శి సింగమ్మగూడ గ్రామ పంచాయతీకి చెందిన నారాయణనాయక్ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గురువారం రాజాపూర్ మండలంలోని సింగమ్మగూడ, రంగారెడ్డిగూడ, గుండ్లపొట్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి మాతృమూర్తి జనంపల్లి శశికళారెడ్డి సమక్షంలో దాదాపు 250కి పైగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ఎప్పుడు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని నారాయణ నాయక్ తెలిపారు. నారాయణ నాయక్‌ను పలువురు ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఉత్తమ తహసిల్దార్‌గా కృష్ణయ్య

**చిన్నచింతకుంట,ఆగష్టు 15 ప్రభాతవార్త :** చిన్నచింతకుంట తహసిల్దార్ కృష్ణయ్య ఉత్తమ తహసిల్దార్‌గా ఎంపికయ్యారు. గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ విజయంద్రబోయి చేతుల మీదుగా ఉత్తమ తహసిల్దార్ అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని కృష్ణయ్య అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పనులను పెండింగ్‌లో లేకుండా సత్వరమే పరిష్కరించినందుకు గాను ఈ అవార్డు రావడం జరిగిందని ఉత్తమ తహసిల్దార్‌గా ఎంపికైన కృష్ణయ్య తెలిపారు. ఉత్తమ తహసిల్దార్‌గా అవార్డు రావడంపై తహసిల్దార్ కార్యాలయ అధికారులు, మండల పాత్రికేయ బృందం తహసిల్దార్ కృష్ణయ్యకు అభినందనలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు.

## నవోదయలో ఆకర్షణగా నిలిచిన ఎర్రకోట

**బిజినపల్లి, ఆగష్టు 15 ప్రభాతవార్త :** వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో ఢిల్లీ ఎర్రకోటను పోలిన నమూనా తయారీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థి దీపక్ బృందం ఆధ్వర్యంలో స్వాతంత్ర వేడుకల సందర్భంగా ఎర్రకోట నమూనాతో పాలు పలు పిరమిడ్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ పి.భాస్కర్‌కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. వైస్ ప్రిన్సిపల్ జి. జానకిరాములు, భాస్కరాచారి, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



ఎర్రకోట నమూనా

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్‌ను ధరించాలన్నారు. ఈ మధ్య కాలంలో కల్వకుర్తి చుట్టు ప్రక్కల జరిగిన ప్రమాదాలు ఆందోళనకు గురి చేస్తున్నాయని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల్లో తమ విలువైన ప్రాణాలు కోల్పోయి కుటుంబాలకు తీరని బాధను మిగులుస్తున్నారన్నారు. కావున ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేసమయంలో రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మానవత ఫౌండేషన్, కల్వకుర్తి పోలీస్, కల్వకుర్తి బార్ అసోసియేషన్, కల్వకుర్తి డాక్టర్ అసోసియేషన్‌ల సంయుక్తంగా అవగాహన కల్పించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటిలోని కొట్ర గేటు నుంచి భారీగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, మానవత ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ రమ్య సౌజన్య, డాక్టర్ శివరాం, ఫౌండేషన్ సభ్యులు డాక్టర్లు వీరమళ్ళశరత్, వీరమళ్ళ రంజిత్, సుందర్‌సింగ్, సందీప్, ప్రవీణ్, మురళి, అభి, అనిల్,నాయకులు జిల్లెల్ల రాములు తదితరులు ఉన్నారు.

## మక్తల్ క్యాంపు కార్యాలయంలో జెండావిష్కరణ


స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే శ్రీహరి

**మక్తల్ టౌన్, ఆగష్టు 15 ప్రభాతవార్త :** పరాయి పాలనలకు వేసిన సంకెళ్ళు, మగ్గిపోయిన భారతమాత బానిస సంకెళ్లు, తెంచుకున్న శుభదినం..ఎందరో మహాత్ముల త్యాగానికి మాతృభూమి కోసం చేసిన త్యాగాలు ఫలించిన రోజు అని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గుర్తుచేశారు. గురువారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే జెండావిష్కరణ చేశారు. ఎమ్మెల్యే పరిపాలన కార్యాలయాన్ని కోర్టుకు ఇస్తున్నందుకు మక్తల్ న్యాయవాదుల బృందం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మక్తల్‌కు కోర్టు మంజూరు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు, మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రవికుమార్, గణేష్‌కుమార్, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అలరించిన సాంస్కృతికం
# ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సోమవారం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ముఖ్య అతిథిగా హాజరైన ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డితోపాటు కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఎమ్మెల్యేలు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జిల్లా అధికారులంతా విద్యార్థులను మెమోంటోలతో సత్కరించారు. తెల్లదొరల కబంధ హస్తాల నుంచి భారతావనికి స్వేచ్ఛను అందించేందుకు అలుపెరుగని పోరాటం సాగించిన స్వాతంత్ర్య సమరయోధుల


చిన్నారెడ్డి చేతుల మీదుగా మెమెంటోలను అందుకుంటున్న విద్యార్థినులు



త్యాగాలను తమ ప్రదర్శనల ద్వారా కళ్లకు కట్టినట్లు చూపించారు. మహాత్మాగాంధీ, సుభాష్‌చంద్రబోసు, నెహ్రూ మహనీయులను అనుకరిస్తూ వారి తరహాలోనే వేషధారణలతో అలరించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్య అతిథి, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ, అధికారులు సందర్శించి అభినందించారు. పెద్దకొత్తపల్లికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు రావుల రాంరెడ్డి సతీమణి సుజాతను శాలువాలతో సత్కరించారు. వివిధ శాఖల్లో అత్యుత్తమ ప్రదర్శనలు ఇచ్చిన 127 మంది ఉద్యోగస్తులకు ఉత్తమ ప్రతిభ పురస్కారాలను అందుకున్నారు. మెప్మా ఆధ్వర్యంలో 36 కోట్ల 76లక్షల చెక్కును 198 మహిళా స్వయం సహాయక సంఘాల నాయకులకు అందించారు.

# మహనీయుల త్యాగఫలమే..

**డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి**
**ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమం**
**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**


జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి,మధుసూదన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 15 ప్రభాతవార్త :** ఎందరో మహనీయుల పోరాటం, త్యాగఫలమే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డిసిసి అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నో భారీ ప్రాజెక్టులను నిర్మించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని అన్నారు. కాని ఈ పదేళ్లలో బిజెపి దేశాన్ని అన్ని రంగాల్లో విఫల మైందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. దేశ రాజ్యాంగం పటిష్టంగా ఉందంటే కాంగ్రెస్ పార్టీ వల్లనేనని అన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాపాలన నడు స్తున్నదని, రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఏ ఉద్దేశంతో అయితే తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నామో దానిని గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. వచ్చే నాలుగున్నరేళ్ల ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శులు వినోద్‌కుమార్, సంజీవ్ ముదిరాజ్, మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, నాయకులు చంద్రకుమార్‌గౌడ్, ఎన్‌పి వెంకటేష్, వసంత, బెక్కరి అనిత, మోహన్‌యాదవ్, అన్వర్‌పాషా, నయీం, సిరాజ్‌ఖాద్రి, లక్ష్మణ్ యాదవ్, గంజి ఆంజనేయులు, సాయిబాబా, ఫయాజ్, రాములు యాదవ్, అజ్మత్ అలీ పాల్గొన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కల్వకుర్తి సబ్ రిజిస్ట్రార్ బి.ఆనంద్, సిబ్బంది

### ఎగిరిన మువ్వన్నెల జెండా

**కల్వకుర్తి, ఆగష్టు 15 ప్రభాతవార్త:** కల్వకుర్తి సబ్ రిజిస్ట్రార్ కార్యాల యంలో సబ్ రిజిస్ట్రార్ బి.ఆనంద్ అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కార్యాలయ ఆవరణలో గాంధీ జీ, అంబేద్కర్ చిత్రపటాలకు సబ్ రిజిస్ట్రార్ బి.ఆనంద్ పూలమాలలు వేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, విజయలక్ష్మి, అటెండర్ రవికాంత్, సిబ్బంది హరీష్ రావు, స్వప్న, అజ్జు, సిరియాల్, శివ, దస్తావేజు లేఖర్లు ఉన్నారు.

**మార్చాలలో ..**

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, యువజన సంఘాల ఆధ్వర్యంలో యువజన సంఘాల అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కొమురం భీం యువసేన భవన్ వద్ద అధ్యక్షులు ఉప్పల నర్సింహ్మా జాతీయ జెండాను ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు.



కొత్తకోటలో జెండా ఎగురవేస్తున్న నాయకులు

### కొత్తకోట మున్సిపాలిటీలో..

**కొత్తకోట ఆగష్టు 15 ప్రభాతవార్త :** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో అదేవిధంగా మదనాపురం మండల కేంద్రంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పట్టణ చౌరస్తాలో మహాత్మ గాంధీ విగ్రహం దగ్గర అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయం, గ్రంథాలయ శాఖ, ఐటిఐ, తహశీల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, మహిళా సమైక్య, వ్యవసాయ కార్యాలయం, పశు వైద్య కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ కళాశాల పాఠశాలలు, ఆయా ప్రభుత్వ శాఖలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుకేషిని విశ్వేశ్వర్ మున్సిపల్ కమిషనర్ సూర్యనారాయణ, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ రవీందర్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి మున్నా, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు బోయేజ్, మిషేక్, కృష్ణారెడ్డి, మేస్త్రి శీను, సుభాష్, నాయకులు వామన్ గౌడ్, భరత్ భూషణ్, అయ్యన్న, గాడిల ప్రశాంత్ పాల్గొన్నారు.

### ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**వీపనగండ్ల, ఆగష్టు 15 ప్రభాతవార్త :** మండలంలోని స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రభుత్వ కార్యాలయంలో గ్రామ పంచాయతీలలో వైద్య ఆరోగ్య కేంద్రంలో, వివిధ పాఠశాలల్లో స్వాతంత్ర్య జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామ పురవీధుల గుండా వీపనగండ్ల మండల కేంద్రంలో విద్యార్థులు జాతీయ జెండాను స్వాతంత్ర్య వేడుకలు జరుపుకొని ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ కార్యాలయం దగ్గర వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడు వీపనగండ్ల పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్సై వీపనగండ్ల ఎంపీడీఓ కార్యాలయం దగ్గర ఎంపీడీఓ శ్రీనివాసరావు సామాజిక ఆరోగ్య కేంద్రం దగ్గర డాక్టర్ ప్రియాంకతో పాటు వివిధ కార్యాలయంలో జెండాలు ఎగురవేశారు.

### ఢిల్లీ వరల్డ్ స్కూల్లో..

**వనపర్తి టౌన్ ఆగష్టు 15 ప్రభాతవార్త :** ఢిల్లీ వరల్డ్ స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలఉ ముఖ్యఅతిథిగా డాక్టర్ రమేష్ బాబు హాజరయ్యారు. విద్యార్థులు చేస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలను చాలా ఆసక్తిగా తిలకించారు. భగత్ సింగ్,రాణి రుద్రమదేవి, సుభాష్ చంద్రబోస్, వంటి స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ ఆకర్షించింది. చిన్నారులు వివిధ దేశభక్తి పాటలకు డాన్స్ అద్భుతంగా ప్రదర్శించారు. పాఠశాలలో నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు, గెలుపొందిన విద్యార్థులకు సైజులు అందించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సరితా మేడం, డాక్టర్ రమేష్ బాబు పొల్గొన్నారు.

### ఆత్మకూరులో..

**ఆత్మకూర్ ఆగష్టు 15 ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంతో పాటుగా మండలంలోని వివిధ గ్రామాలలో ఆయా ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలు గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొని జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చైర్మన్ గాయత్రి రవికుమార్ యాదవ్ ఎంపీపీ కార్యాలయ ఆవరణలో ఎంపిడీఓ సుజాత పోలీస్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో సీఐ శివకుమార్ పిఎసిఎస్ కార్యాలయ ఆవరణలో చైర్మన్ గాడి కృష్ణమూర్తి మండల రెవెన్యూ కార్యాలయ ఆవరణలో తహశీల్దార్ రాజు తదితరులు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రధానంగా తెల్లవారుజాము నుంచి పట్టణంలోని ఆయా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ప్రభాత బేరి నిర్వహించి పట్టణంలోని ప్రవీదుల గుండా జాతీయ నేతలకు జేజేలు కొడుతూ ప్రభాత బేరి నిర్వహించారు. ఎన్విరామన్ పాఠశాలలో దాదాపు మూడు గంటల పాటు కొనసాగిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకర్షించాయి.

### రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**చిన్నచింతకుంట, ఆగష్టు 15 ప్రభాతవార్త :** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గురు వారం స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ సుధాకర్‌రెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శేఖర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రాహుల్, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ రాజేష్‌ఖన్నా, జడ్పీ ఉన్నత పాఠశాలలో జిహెచ్ఎం మాధవి, మండల మహిళా సమాఖ్యలో ఎటిఎం విష్ణుచారి, ఎస్సీ, బిసి, సంక్షేమ హాస్టల్‌లో వార్డెన్లు విజయ్‌ప్రసాద్, రాములు,ఆయా గ్రామ సచివాలయాల్లో కార్యదర్శులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో, అంగన్‌వాడి కేంద్రాలు, యువజన కేంద్రాలలో జెండాను ఎగురవేశారు.


జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎస్పీ జానకి

## మహనీయుల పోరాటాల వల్లే..

- **మహబూబ్‌నగర్ ఎస్పీ కార్యాలయంలో జెండా ఎగురవేసిన ఎస్పీ జానకి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 15 ప్రభాతవార్త :** ఎందరో మహనీయుల పోరాటాలు, మరెందరో బలిదానాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ అన్నారు. మహబూబ్‌నగర్ ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ప్రజలందరికి స్వాతంత్ర్య దినోత్సవం శుభా కాంక్షలు తెలిపారు. పోలీస్ సిబ్బంది అందరం కూడా ప్రజల అవసరాలు తీర్చే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఎఆర్ అదనపు ఎస్పీ సురేష్‌కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డిసిఆర్‌బి డిఎస్పీ రమణారెడ్డి పాల్గొన్నారు.

## ఎస్సి కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

**కొత్తకోట ఆగష్టు 15 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ను కొత్తకోట మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులు జెయం మిషేక్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లాలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడ్డ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.

## ఉత్తమ గ్రామ పంచాయతీగా మల్లేపల్లి

**రాజాపూర్,ఆగష్టు 15 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో రాజాపూర్ మండలంలోని మల్లేపల్లి గ్రామ పంచాయతీకి అవార్డు లభించింది. ఈ మేరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి సమక్షంలో మల్లేపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి జిషన్ అలీ అవార్డును అందుకున్నారు. తన గ్రామ పంచాయతీకి అవార్డు రావడం పట్ల ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి జీషన్ అలీ సంతోషం వ్యక్తం చేశారు. చిత్రంలో డిపిఓ పార్థసారథి, మండల స్పెషల్ ఆఫీసర్ ఇందిరా, ఎంపిఓ వెంకట్‌రాములు, మల్లేపల్లి గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శశిధర్ ఉన్నారు.

### తెల్కపల్లిలో..

**తెల్కపల్లి,ఆగష్టు 15 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో పరిసర గ్రామాల్లో గురువారం నిర్వహించిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి రామ్‌లాల్ తహసిల్దార్ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై, ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల నిర్వాహకులు, ప్రిన్సిపాళ్లు ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో ఆ శాఖల అధికారులు, సింగిల్‌విండో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ డైరెక్టర్లు, మాజీ ఎంపిపిలు, మాజీ వైసిపిలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ వార్డు సభ్యులు, మాజీ ఎంపిటిసిలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర వేడుకలు

**బిజినేపల్లి,ఆగష్టు 15 ప్రభాతవార్త:** మండలంలో 78వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ వేడుకల్లో జాతీయ పతాకాలను ఎగురవేసి వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎంపిడిఓ కార్యాలయంపై మండల ప్రత్యేక అధికారి రమాదేవి, తహ సిల్దార్ శ్రీరాములు, పంచాయతీరాజ్ డిఇ గోవింద్‌నాయక్, వ్యవసాయ అధికారి నీతిరెడ్డి, ఎంఈఓ భాస్కర్‌రెడ్డి, ఎస్సై నాగశేఖర్‌రెడ్డి, పశు వైద్యాధికారి డా. జీవిత, పోస్టాఫీస్ ఎస్పీఎం ఈశ్వర్, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామా ల ప్రత్యేక అధికారులు, మండల వ్యవసాయ పరపతి కేంద్రంపై ఛైర్మన్ నాయినోళ్ళ బాలరాజు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో సహాయ సం చాలకులు మల్లారెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ డా. ప్రభాకర్‌రెడ్డి, వ్యవసాయ కళాశాలపై డీన్ పుష్పలత జెండాలను ఆవిష్కరించారు. పాలెం నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. ఎంపిడిఓ కథలప్ప, డిప్యూటి తహసిల్దార్ రవికుమార్, ఐకెపి ఎపిఎం రజిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె రాములు,నాగన్న, నరెందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు కల నెరవేరుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వడము కొరకు ప్రణాళికలు రూపొందించారు. విద్యుత్ శాఖలో భాగంగా జిల్లాలో నెలకొన్న పరిశ్రమలు, వ్యవసాయ రంగానికి నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా 33/11 కేవి సామర్థ్యంతో 16సబ్ స్టేషన్లు నిర్మించామన్నారు. జిల్లాలో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు, శ్రీశైలం బ్యాక్ వాటర్ కలవు. జిల్లాలో మొత్తం 142 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలలో 13674 మంది మత్స్యకారులకు సభ్యత్వం కలదు. వైద్య,ఆరోగ్య శాఖలో భాగంగా తెలంగాణ డయాగ్నోస్టిక్స్ లో భాగంగా జిల్లాలో తెలంగాణ డయాగ్నోస్టిక్ ను ప్రారంభించి 52 రకాల రక్త పరీక్షలను సీబీపీ, ఎల్.ఎఫ్.టి డెంగ్యూ, మలేరియా, మొదలైన పరీక్షలను ఉచితంగా చేయటం జరుగుతుంది.అనంతరం స్వాతంత్ర్య సమరయోదులు స్వర్గీయ బలరాం భార్య సీతమ్మను శాలువా, పూల దండతో సత్కరించారు.

**కనువిందు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు..**

బాలబాలికలు తమ ఆటల ద్వారా అలరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, పోలీస్ శాఖ, వివిధ శాఖల్లో పనిచేస్తున్న సిబ్బంది 156 మందికి ప్రశంసా పత్రాలను ముఖ్య అతిథి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం స్టాల్స్ లను సందర్శించారు. అటవీ శాఖ , విద్యా ఆరోగ్య శాఖ ,గ్రామీణాభివృద్ధి శాఖ, ఉద్యాన శాఖ తదితర శాఖలు తాము చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పై స్టాల్ ప్రదర్శించారు. జిల్లాలోని 1042 గ్రామీణ మహిళా సంఘాల సభ్యులకు రూ. 98.92 కోట్ల బ్యాంక్ లింకేజి వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు. మెప్మా కింద 75 మహిళా సంఘాలకు రూ. 7 కోట్ల80 లక్షల 80 వేల రూపాయల చెక్కును మహిళా సమాఖ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను పంపిణీ చేసిన ఎంపి మల్లు రవి...

**గద్వాల, ఆగష్టు 15, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను ఎంపీ మల్లు రవి బాధిత కుటుంబాలకు అందజేశారు. గురువారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా ఆయన గద్వాలలో పర్యటించారు. ఈ సందర్భంగా సుజాత భర్త రాఘవేంద్ర 60,000, లక్ష్మీ భర్త మల్లికార్జున్ రెడ్డి 15,000, ఖలీల్ అహ్మద్ తండ్రి అబ్దుల్ వహాద్ 35,000, ఉప్పరి సరస్వతి భర్త రాజశేఖర్ 7,000, ఆదిత్య తండ్రి మట్టయ్య 33,000 రూపాయల చెక్కులను బాధితులకు సిఎం సహాయ నిధి క్రింద నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత తిరుపతయ్య, మున్సిపాల్ చైర్మన్ బి.ఎస్ కేశవ్‌ల చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆయా మండలాల, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



బాధితులకు చెక్కులను అందజేస్తున్న ఎంపి మల్లు రవి

## పాలెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డా.పి.రాములు

**బిజినపల్లి, ఆగష్టు 15 ప్రభాతవార్త :** పాలెం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశా ప్రిన్సిపాల్‌గా డా.పి. రాములు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన డా. పి. రాములు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి అందరం కలసి పని చేద్దామని అన్నారు. కళాశాలకు లభించిన అటానమస్ (స్వయంప్రతిపత్తి)ను పూర్తిగా ఉపయోగించుకుని నాగర్‌కర్నూల్ జిల్లాలోని విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన మెరుగైన విద్యను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ వర్కాల శ్రీనివాసులు, అధ్యాపక బృందం సుష్మ, నాగరాజు, శివ, రామకృష్ణ, నాగలింగం, స్వప్న, మహేశ్వర్‌జీ, ప్రవళిత, మనోజ్‌కుమార్, ప్రకాష్, యాదగిరి, అధ్యాపకేతర బృందం, సీనియర్ అసిస్టెంట్ కవిత, అక్బర్, కురుమయ్య, బాలస్వామి, నగేష్‌లు పాల్గొన్నారు.



నూతన ప్రిన్సిపాల్‌కు ఆహ్వానం పలుకుతున్న కళాశాల సిబ్బంది

## ఉత్తమ గ్రామ పంచాయతీగా అడ్డాకుల మంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రం

**అడ్డాకుల, ఆగష్టు 15 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ఈనెల 5వ తేదీనుండి 9వ తేదీ వరకు నిర్వహించిన కార్యక్రమానికి గాను మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండల గ్రామ పంచాయతీ అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. అందుకుగాను గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, ఎస్పీ జానకి, కలెక్టర్ విజయంద్రిబోయి, గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, మండల తహసిల్దార్ మదన్‌మోహన్‌గౌడ్, ఎంపిఓ విజయ్‌కుమార్ యాదవ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సరస్వతి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.



ప్రశంసా పత్రం అందుకుంటున్న దృశ్యం

## డిసిసి కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

### హాజరైన రాష్ట్ర పోలీస్ వేర్ హౌసింగ్ ఛైర్మన్ జి గురునాథ్‌రెడ్డి

**నారాయణపేట టౌన్, ఆగష్టు 15 ప్రభాతవార్త :** 78వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రంలోని డిసిసి కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర పోలీస్ వేర్ హౌజింగ్ ఛైర్మన్ గురునాథ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ గందె అనసూయ చంద్రకాంత్, వైస్ ఛైర్మన్ హరినారాయణ భట్టడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి వేణుగోపాల్, పట్టణ అధ్యక్షుడు ఎండి సలీం, మండల అధ్యక్షులు శివారెడ్డి, రవిందర్‌రెడ్డి, మనోహర్‌గౌడ్ బాల్‌రెడ్డి, కౌన్సిలర్లు జొన్నల అనిత, బండి రాజేశ్వరి, నారాయణమ్మ, అమీరుద్దిన్, సరిత సతీష్‌గౌడ్, యూసుఫ్ తాజ్, మహిమూద్ ఖురేషి పాల్గొన్నారు.




జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న దృశ్యం

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

**అయిజ ఆగష్టు 15 ప్రభాతవార్త :** పట్టణంలోని కర్నూల్, రాయచూరు చౌరస్తా సమీపంలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న బోయ రాదధ (28) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పట్టణానికి చెందిన బోయ పెద్ద రాముడు 13 సంవత్సరాల కిందట వివాహం జరిగింది. అతడికి ఒక్క కుమార్తె ఉంది ఇటీవల ఆమె అనారోగ్యానికి గురి అయ్యింది. దీంతో పెద్ద రాముడు కర్నూలు జిల్లా పెద్దకడుమూరు కు చెందిన లక్ష్మయ్య కుమార్తె రాధ ను 6 నెలల కిందట రెండవ వివాహం చేసుకున్నాడు. ఆమెతో వేరే కాపురం పెట్టాడు. కొంతకాలం వారి సంసారం సవ్యంగా సాగింది. భర్త లేని సమయంలో ఇంట్లో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గ్రహించిన కాలనీవాసులు భర్త పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్సై విజయ్ భాస్కర్ అక్కడికి చేరుకొని కిటికీ ఊచలు తొలగించి ఆమెను కిందికి దింపగా అప్పటికి మృతి చెందింది. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై మృతురాలు తండ్రి లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అయితే తండ్రి ఫిర్యాదులో తన కూతురుకు అప్పుడప్పుడు కడుపు నొప్పి వచ్చేదని అది తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిందని పేర్కొన్నట్టు ఎస్సై తెలిపారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి చిత్రపటానికి క్షీరాభిషేకం

**ఉప్పునుంతల, ఆగష్టు 15 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ సాధారణ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో 2 లక్షల వరకు రుణమాఫీ వర్తింపజేశారు. మూడో విడత ఆగస్టు 15న 2 లక్షల వరకు రుణమాఫీ చేయడంతో గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో సీఎం రేవంత రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మాట తప్పని మడమ తిప్పని మా నాయకుని హామీ ప్రతిప క్షాలకు దిమ్మ తిరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి, తిప్పర్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో వారితోపాటు మాజీ జడ్పీటిసి అనంత ప్రతాపరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు మద్దు నరెందర్‌రెడ్డి, సూరం నారాయణరెడ్డి, ఆలూరి శ్రీనివాసులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్, శేఖర్‌గౌడ్, మండల బిసి సంఘం అధ్యక్షుడు మడ్డి తిరుపతయ్యగౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సిహెచ్ శ్రీను, మహిళా రైతులు, గ్రామాల నుంచి వచ్చిన పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్లిన సిబ్బందికి సన్మానం

**ఉట్కూర్, ఆగష్టు 15 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రాథమి క ఆరోగ్య కేంద్రంలో ఇటీవల సాధారణ బదిలీలలో భాగంగా వేర్వేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు బదిలీపై వెళ్లిన సిబ్బందికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. డా. భవాని, ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్‌కుమార్, నూతనంగా కొల్లూరు ఉప కేంద్రానికి వచ్చిన ఎంఎల్‌హెచ్‌పి నర్సింగమ్మ, ఎంఎల్‌హెచ్‌పి శ్రీలత నరసింహులు ఫార్మాసిస్టు శ్రీనివాస్, నర్సింగ్ ఆఫీసర్లు రాజశ్రీ, భానుప్రియ, ఆరోగ్య కార్యకర్తలు శైలజ, సుజాత, మహేశ్వరి, కవిత, శారద, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. వీడ్కోలు పొంది వారిలో మణిమాల, మంజుల, ఈసి ఆరోగ్య కార్యకర్త నఫీసున్నిసాబేగం, సీనియర్ అసిస్టెంట్ మల్లేష్, ఆఫీస్ సబార్డినేటర్, కోవిడ్ ఎల్‌టి బాల్‌రాజ్ పూలమాల శాలువాతో సన్మానంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా రోజులుగా మేము ప్రజలకు చేసిన సేవలను మరిచిపోలేమని ముమ్మందు మరిన్ని సేవలు చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు.

# భూత్పూర్‌లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా..!!

**భూత్పూర్, ఆగష్టు 15, ప్రభాతవార్త :** భారత 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం భూత్పూర్‌లో ఘనంగా జరిగాయి. ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, వివిధ సంఘాల కార్యాలయాల వద్ద ప్రముఖులు మువ్వన్నెల ముచ్చటైన జెండాల నెగుర వేసి సంబురాలు నిర్వహించారు. విద్యాసంస్థల యాజమాన్యాలు తెల్లవారుజామునే విద్యార్థులచే ప్రభాత్‌భేరి నిర్వహించారు. ఆయా పాఠశాలల చిన్నారులు వివిధ దేశ నాయకుల వేషధారణలతో అందరిని ఆకర్శించి అలరించారు. పట్టణ మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ జాతీయ జెండానెగురవేయగా, కమిషనర్ సురేందర్‌రెడ్డి, మేనేజర్ శంకర్‌నాయక్‌లు పాల్గొన్నారు. సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి జెండా నెగురవేయగా, సీఈఓ రత్నయ్య పాల్గొన్నారు. మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ నాగయ్య జాతీయ జెండా నెగుర వేశారు. తహసిల్ కార్యాలయం వద్ద ఎమ్మార్వో రాజు, మండల పరిషత్ కార్యాలయం వద్ద స్పెషలాఫీసర్ వేణుగోపాల్ జెండానెగుర వేయగా, ఎంపీఓ శ్రీదేవి ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు. పీహెచ్‌సీ వద్ద ఎంఓ మొహ్మద్ అబ్దుల్ రబ్ జెండా నెగరవేయగా, సీహెచ్ఓ అయూబ్‌ఖాన్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు. జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఆనందమ్మ, న్యూఎరా హైస్కూల్‌వద్ద కరస్పాండెంట్ క్రాంతికుమార్, సాహితీ కాన్సెప్ట్ స్కూల్ నందు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ జాతీయ జెండా నెగురవేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తూము శ్రీనివాస్‌రెడ్డి, మేకల సత్య నారాయణ, గడ్డం యాదయ్య, గడ్డం రాములు, సత్తూర్ అశోక్‌గౌడ్, సత్తూర్ సురేష్‌గౌడ్, రామకృష్ణ, బాలకోటి, అజీజ్, జాకీర్‌తో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ(సత్యం) ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇక బీసీ కాలనీలోని ఠాగూర్ మెమోరియల్ స్కూల్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ జాతీయ నాయకుల వేష ధారణలతో పాఠశాల చిన్నారులు ప్రభాత్ భేరి నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ గొడుగు వేదాంతం వెంకటయ్య పాఠశాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కాడ్లూర్ ఛాముండేశ్వరితో పాటు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఏపిజీవీబీ బ్యాంక్ ఆవరణలో జెండాను బ్రాంచి మేనేజర్ లోకేష్‌రెడ్డి ఎగుర వేయగా ఫీల్డ్ ఆఫీసర్ హరీష్‌చారి పాల్గొన్నారు. భూత్పూర్ చౌరస్తాలో ఆటో యూనియన్ సభ్యులు జాతీయ జెండానెగుర వేశారు. భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వినూత్నంగా ప్రభాత్‌భేరి నిర్వహించారు. దాదాపుగా వెయ్యి అడుగుల జాతీయ జెండాతో గ్రామంలో వీధుల గుండా ప్రదర్శిస్తూ ప్రభాత్‌భేరిని నిర్వహించి తమ జాతీయతా భావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయలు గుముడాల చక్రవర్తిగౌడ్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, కమిషనర్ సురేందర్‌రెడ్డి ఇతర కౌన్సిలర్లు



ప్రభాత్‌భేరి నిర్వహిస్తున్న పట్టణ ఠాగూర్ మెమోరియల్ స్కూల్ విద్యార్థులు

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఉప్పునుంతల, ఆగష్టు 15 ప్రభాతవార్త :** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో పాఠశాల విద్యార్థులచే వేకువజామున ప్రభాతభేరి నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ సునిత, ఎంపిడిఓ కార్యాలయం వద్ద మండల ప్రత్యేక అధికారి నాగేందర్, ఎమ్మార్సీ వద్ద గెజిటెడ్ హెచ్‌ఎంల సంఘం జిల్లా అధ్యక్షుడు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై లెనిన్, ఐకెపి కార్యాలయం వద్ద మండల మహిళా సమైక్య కార్యదర్శి భారతి, వైద్యశాల వద్ద వైద్యాధికారి డా. బిక్కులాల్, ప్రాథమిక వ్యవసాయ పరపతి కేంద్రం (సింగిల్‌విండో) మాజీ సింగిల్‌విండో ఛైర్మన్, ప్రస్తుతం సింగిల్ విండో డైరెక్టర్ మద్దు నరెందర్‌రెడ్డి, గ్రామ పంచాయతీ వద్ద గ్రామ ప్రత్యేకాధికారి మోహన్‌లాల్, హైస్కూల్ వద్ద గెజిటెడ్ హెచ్‌ఎంల సంఘం అధ్యక్షుడు పాఠశాల హెచ్‌ఎం జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద మండల వ్యవసాయ అధికారిణి గద్వాల సునిత, ప్రైమరీ స్కూల్ వద్ద పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బిచ్యానాయక్, హాస్టల్, విద్యుత్ కార్యాలయం, అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘం అధ్యక్షుడు పాతుకుల కురుమయ్య జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మోహన్ లాల్, మాజీ జడ్పీటిసి అనంత ప్రతాప్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, తిప్పర్తి నరసింహారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు సూరం నారాయణ్‌రెడ్డి, ఆలూరి శ్రీనివాస్, ఉప తహసిల్దార్ సరస్వతి, సింగిల్‌విండో సీఈఓ కొత్త రవిందర్‌రావు, వైద్య అధికారులు డా. స్వప్న, డా. నందిని, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాస్కర్, శేఖర్‌గౌడ్, సిహెచ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఉప్పునుంతల తహసిల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసిల్దార్ సునిత

**పెబ్బేర్ ఆగష్టు 15 ప్రభాతవార్త :** 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పిఎస్ పెబ్బేరు చెంచువాడ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాలలో విద్యార్థులు వివిధ జాతీయ నాయకుల వేషధారణ ధరించి అలరించాయి. అనంతరం జాతీయ పథకాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ పార్వతి శివ సాయి, స్థానిక కౌన్సిలర్ ఎల్ల స్వామి, నాయకులు తోకల సత్యనారాయణ, గుడిసె వేణు యాదవ్, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హోమియోపతి డిస్పెన్సరీ వైద్యాధికారి డా. జి వసుంధర జాతీయ పతక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, హెల్త్ సూపర్ వైజర్ స్టాఫ్, హెల్త్ అసిస్టేంట్ లు పాల్గొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై సిహెచ్ హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి జాతీయగీతం ఆలపించారు. జాతీయ గీతం ఆలపించిన విద్యార్థులకు నోటుబుక్కులు పిల్లలకు అందజేశారు. పెబ్బేర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో కమిషనర్ ఆదిశేషు చైర్మన్ కర్ణ శ్రీ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు. ఉత్తమ సిబ్బందిగా రాజు, కృష్ణకు అవార్డు వచ్చినందుకు కమిసనర్ చైర్మన్ అభినందించారు. అగ్రికల్చర్ ఆఫీసులో చంద్రమౌళి ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. గ్రంథాలయంలో జ్యోతి ఆధ్వర్యంలో ఎంపీడీఓ ఆఫీస్ లో రవీంద్ర ఎమ్మార్వో డి లక్ష్మీ ఆధ్వర్యంలో వెలుగు ఆఫీస్ లో మధుసూదన్ రెడ్డి ఏపిఎం ఆధ్వర్యంలో ఏపీఓ అక్తర్ ఉన్నిసా బేగం తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో

**పాన్‌గల్ ఆగష్టు 15 ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు పంచాయతీ కార్యాలయాలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పై ఎస్సై శ్రీనివాస్ సింగిల్ విండో కార్యాలయం పై డిసిసిబి డైరెక్టర్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి శాఖ గ్రాంథాలయం పై ఎక్బాల్ రైతు వేదిక భవనం వద్ద వ్యవసాయ అధికారి సాజిద్ రహమాన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర డాక్టర్ చంద్రశేఖర్ పంచాయతీరాజ్ డివిజనల్ ఆఫీసు దగ్గర సీనియర్ అసిస్టేంట్ రాఘవేందర్ మండల పరిషత్ కార్యాలయం పై ఎంపీడీఓ గోవిందరావు తహశీల్దార్ కార్యాలయం పై తహశీల్దార్ సుభాష్ నాయుడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి లు జాతీయ జెండాలు ఎగరవేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, మాజీ జెడ్పిటిసి రవికుమార్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఫోటో

**అమరచింత ఆగష్టు 15 ప్రభాతవార్త :** అమరచింత మున్సిపల్ కేంద్రంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు జాతీయ స్వతంత్ర్య సమరయోధుల వేషదారణతో పట్టణంలో పలు పురవీధుల్లో ర్యాలీలో విద్యార్థుల వేషధారణ పట్టణ ప్రజలు తిలకించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. బి రమేష్ రెడ్డి పోలీస్ స్టేషన్లో ఎస్సై ఎంపీడీఓ కార్యాలయంలో శ్రీనివాసులు జాతీయ జెండాలను ఎగరవేశారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయం పై ఆయ శాఖలకు చెందిన అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు. అలాగే ఏబీవీపీ, కాంగ్రెస్ పార్టీల కార్యాలయాల దగ్గర ఆయా పార్టీలకు చెందిన నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.




అమరచింత మున్సిపల్ కార్యాలయం ముందు జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ

**గోపాల్‌పేట ఆగష్టు 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ శాఖల ఆధ్వర్యంలో ఆయా శాఖల అధికారులు 78వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించుకుని మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమం సందర్భంగా మండల కేంద్రంలోని తహశీల్దార్ ఆఫీస్ దగ్గర తహశీల్దార్ తిలక్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర ఎంపీడీఓ శంకర్ నాయక్, పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్సై హరి ప్రసాద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాల దగ్గర పంచాయతి కార్యదర్శులు జెండాను ఎగరవేసి స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



జెండాను ఎగరవేసి సెల్యూట్ చేస్తున్న తహశీల్దార్ తిలక్ రెడ్డి, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది

**కెటిదొడ్డి, ఆగష్టు 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రభుత్వ పాఠశాలలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శివశంకర్, మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో కె. కృష్ణమోహన్, పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో ఎస్సై శ్రీనివాస్‌రావు, మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మురళి, గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ లక్ష్మినారాయణ, అంగన్‌వాడి కేంద్రాలలో అంగన్‌వాడి టీచర్లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి భీమన్న, మాజీ విద్యా కమిటి ఛైర్మన్ సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణుచిత్తుడు, ఆర్.ఉరుకుందు, హనుమంతు, గుంతబాయి శ్రీనివాసులు, పిల్లి శ్రీనివాసులు, యుగంధర్, చాకలి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు, గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## పి.జనార్ధన్‌గౌడ్‌కు ఉత్తమ సేవా పతకం

**మహ్మదాబాద్, ఆగష్టు 15 ప్రభాతవార్త :** స్వతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ డిపార్టుమెంట్‌లో తన ఉత్తమ సేవలు అందించినందుకు గాను మహ్మదాబాద్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ అయిన పి. జనార్ధన్‌గౌడ్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు చేతులమీదుగా సేవా పతకం బహూకరించారు.



## రెపరెపలాడిన మువ్వన్నెలజెండా



జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపిడిఓ ఆంజనేయులు

**లింగాల, ఆగష్టు 15 ప్రభాతవార్త :** 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని అన్ని గ్రామాలలో ము వ్వన్నెల జెండా రెపరెపలాడింది. పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలపై జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కా ర్యాలయంలో ఎంపిడిఓ ఆంజనేయులు, తహసిల్దార్ కార్యాల యంలో తహసిల్దార్ తబితారాణి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జగ న్మోహన్, సింగిల్ విండో కార్యాలయంలో ఛైర్మన్ హన్మంతురెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎఒ నాగార్జునరెడ్డి జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**మహ్మదాబాద్, ఆగష్టు 15 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ నుండి చించోలి వరకు జాతీయ రహదారి 167 రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నందున శుక్రవారం మహ్మదాబాద్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వెంకటరెడ్డిపల్లి గ్రామాలలో ఉదయం 10 గం.లనుండి 11 గం.ల వరకు గంటసేపు విద్యుత్ అంతరాయం ఉంటుందని లైన్‌మెన్ కాంతారావు, విద్యుత్ ఏఈ సత్యం ఒక ప్రకటనలో తెలిపారు.

## రోగులకు అన్నం ప్యాకెట్లు పంపిణీ



రోగులకు అన్నం ప్యాకెట్లు అందజేసిన దృశ్యం

**మక్తల్ టౌన్, ఆగష్టు 15 ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రంలో వెల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంతో పవిత్రమైన స్వాతంత్ర దినోత్సవం రోజు తమ వంతుగా ఏదైనా సేవా కార్యక్రమం చేయాలన్న ఉద్దేశంతో వెల్డర్ కరీం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు, రోగులకు వారి కుటుంబ సభ్యులకు అన్నం ప్యాకెట్లను పంపిణీ చేశారు.

## ఉత్తమ అవార్డు అందుకుంటున్న అంగన్‌వాడి ఆయా



ఢిల్లీలో జాతీయస్థాయి పురస్కారం అందుకున్న అంగన్‌వాడి ఆయా నిర్మల

**ఉప్పునుంతల, ఆగష్టు 15 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల అంగన్‌వాడి కేంద్రం 1లో పని చేస్తున్న అంగన్‌వాడి ఆయా నిర్మల జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో హైదరాబాద్ జోన్ పరిధిలో నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట తాలూకా బల్మూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఉప్పునుంతలకు చెందిన అంగన్‌వాడి ఆయా నిర్మలకు జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు పురస్కారం అందుకోవడం పట్ల మండల ప్రజా ప్రతినిధులు, ఐసిడిఎస్ సిడిపిఓలు దమయంతి, లక్ష్మి, సూపర్‌వైజర్ బిపాషా, అమృతలు ప్రత్యేకంగా అభినందించారు. హైదరాబాద్ జోన్ పరిధిలో ఉప్పునుంతల మండలానికి చెందిన నిర్మల అవార్డు అందుకోవడం గర్వించదగ్గ విషయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, తిప్పర్తి నరసింహారెడ్డి, మాజీ జడ్పీటిసి అనంతప్రతాప్‌రెడ్డి ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. అంగన్‌వాడి సెంటర్‌లో ఆయాగా పని చేస్తూ కేంద్రంలో పిల్లలకు, తల్లులకు సేవలందిస్తూ అందరికి అందుబాటులో ఉండి మండలంలోనే ఆదర్శంగా నిలిచారని సిడిపిఓలు దమయంతి, లక్ష్మి, సూపర్‌వైజర్ బిపాషాలు పాల్గొన్నారు.

## వృద్ధులకు అండగా ప్రభుత్వం:ఎమ్మెల్యే కసిరెడ్డి



వృద్ధులకు ఎమ్మెల్యే పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** వృద్ధులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. కల్వకుర్తి పట్టణంలో డిడబ్ల్యూఓ పీబీఎస్ కో మేనేజ్‌మెంట్‌లో నిర్వహిస్తున్న ప్రభుత్వ వృద్ధాశ్రమంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేసి అనంతరం వృద్ధులకు దుస్తులను, టవల్స్, దుప్పట్లు, ఇతర వస్తువులను, పండ్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లోనిరాధరణకు గురైన వృద్ధులను చేరదీసి వృద్ధాశ్రమంలో చేర్పించాలని సూచించారు. వృద్ధాశ్రమానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, యెన్నం భూపతిరెడ్డి, ఎస్ఐ జి.మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు గోరటి శ్రీనివాసులు, జిల్లెల్ల రాములు, రాకేష్‌కుమార్, రాం పర్వతాలు, వృద్ధాశ్రమ నిర్వాహకులు పి.వెంకటయ్య, హోం కోఆర్డినేటర్ పద్మమ్మ, అసిస్టెంట్ హోం కోఆర్డినేటర్ పరమేష్, సిబ్బంది, వృద్ధులు తదితరులు ఉన్నారు.

## తుమ్మల రేవంత్‌రెడ్డికి ఉత్తమ సేవా అవార్డు



**వెల్దండ, ఆగస్టు 15 ప్రభాతవార్త:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న తుమ్మల రేవంత్‌రెడ్డి ఉత్తమ సేవలందించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా అవార్డును జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేస్తూ ఉన్నతాధికారుల సూచన మేరకు పనిచేసినందుకు జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి దేవా సహాయం, ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి గోపాల్‌లు అవార్డు రావడానికి సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలో పనిచేస్తున్న తుమ్మల రేవంత్‌రెడ్డికి ఉత్తమ సేవా అవార్డు రావడం పట్ల మండల నాయకులు అభినందించారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న తహసీల్దార్ ఇబ్రహీం



**కల్వకుర్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** ఆయా ప్రభుత్వ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారుల కు ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవా పురస్కార్ అవార్డు, ప్రశంస పత్రాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందిస్తారు. అందులో భాగంగా రెవెన్యూ రంగంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను కల్వకుర్తి తహసీల్దార్ ఇబ్రహీంకు, ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ పద్మావతికి ప్రశంస పత్రంతో పాటు పురస్కార్ అవార్డును తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి, కలెక్టర్ బదావత్ సంతోష్, ఎమ్మెల్యేలు రాజేష్‌రెడ్డి, వంశీకృష్ణల చేతుల మీదుగా అందుకున్నారు.

## కైలాసం గుట్టను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేకు వినతి...



**కల్వకుర్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి పట్టణంలోని కైలాసం గుట్ట అభివృద్ధి చేయాలని వినతి పత్రం అందించారు. కైలాసం గుట్టకు రోజు రోజుకు భక్తుల ఆదరణ పెరుగుతుందని, ఎన్నో సంవత్సరాల నుంచి అక్కడ దైవ దర్శనానికి ప్రత్యేక విశిష్టత ఉందని, దైవ దర్శనం కోసం గుట్టపైకి వెళ్లడానికి సరైన రోడ్డు మార్గంలేదని, రాత్రి సమయాల్లో వెళ్లడానికి విద్యుత్ కాంతులు లేకపోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని కైలాసం గుట్టను అభివృద్ధిని చేస్తే పర్యాటక కేంద్రంగా మారుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, దుర్గప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మైసమ్మ దేవాలయ వార్షికోత్సవ వేడుకలు

**కల్వకుర్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో గాంధీనగర్‌లోని మైసమ్మ దేవాలయ 10వ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డ, మాజీ జాతీయ బీసీ కమిషన్‌సభ్యులు తల్లోజు ఆచారిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ కార్యక్రమంలో పాల్గొని ధర్మహితం కోసం పాటు పడాలన్నారు. దేవాలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ బీసీ కమిషన్ సభ్యులను దేవాలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్‌బృంగి ఆనంద్‌కుమార్, అన్నదాత కొల్లోజు లక్ష్మి రాజేష్‌చారి, కమిటీ సభ్యులు మొగిలి దుర్గప్రసాద్, బృంగి వివేకానంద, నర్సింహ్మా, శ్రీకాంత్, కృష్ణయ్య, స్థానిక కాంగ్రెస్, బీజేపీ నాయకులు భక్తులు తదితరులు ఉన్నారు.

## ఎల్‌ఓసి లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే

**గద్వాల ఆగష్టు 15 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు జమ్మిచేడు చెందిన హసీనా బేగం భార్త మహమ్మద్ కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయిన 1లక్ష 50 వేలు రూపాయలు ఎల్ఓసి లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యకు అందజేశారు.పిఎసిఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, సత్యా రెడ్డి, విక్రమ్ సింహరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వేణుగోపాల్ కౌన్సిలర్ నాగి రెడ్డి, సుధాకర్, నాయకులు ప్రవీణ్, భగవంతుడు, పూడుర చిన్నయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్లలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



మైనార్టీ గురుకులంలో దినోత్సవ వేడుకలు

**జడ్చర్ల, ఆగస్టు15, ప్రభాతవార్త:** జడ్చర్ల మండల కేంద్రంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సత్యనారాయణరెడ్డి జెండాను ఆవిష్కరించారు. పాతబజార్ గాంధీ చౌక్ వద్ద కమిషనర్ రాజయ్య, వైస్ చైర్‌పర్సన్ సారికారామ్మోహన్ జెండావిష్కరణలో పాల్గొన్నారు. నాగసాల వద్ద ఉన్న మైనార్టీ గురుకులంలో ఉత్సాహంగా జెండా పండుగ నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.నినాదాలు చేస్తూ వివిధ వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు.



స్వాతంత్ర్య వేడుకల్లో జడ్చర్లలోని అక్షర పాఠశాల విద్యార్థులు

# స్వతంత్ర వేడుక... ఎమ్మెల్యే కానుక

- జడ్చర్ల నియోజకవర్గ విద్యార్థులకు
- ఉచితంగా షూ పంపిణీ
- స్వయంగా తానే చిన్నారి
- కాళ్ళకి తొడిగిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి
- నియోజకవర్గ విద్యార్థులందరికి షూస్
- అందజేస్తా: ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



విద్యార్థికి షూ తొడుగుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 15 ప్రభాతవార్త :** స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జడ్చర్ల నియోజకవర్గ విద్యార్థులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు. జడ్చర్ల నియోజకవర్గంలో 27 వేల మంది ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు షూను ఉచితంగా అందించేందుకు గురువారం శ్రీకారం చుట్టారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జడ్చర్ల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిథిగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు కానుకగా అందిస్తున్న షూను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి పరిశ్రమల నుంచి రూ. 25 వేల సిఎస్ఆర్ ఫండ్స్ కోరినట్లు తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో దాదాపుగా 27 వేల మంది విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సిఎస్ఆర్ కార్యకలాపాల ద్వారా జడ్చర్ల నియోజకవర్గంలోని పాఠశాలలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో జరగబోయే పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. కార్యక్రమంలో సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, ఎంఈఓ మంజులాదేవి, కౌన్సిలర్ రఘురాంగౌడ్, నాయకులు బాద్మి రవిశంకర్, కావేరమ్మపేట మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా పంద్రాగస్టు వేడుకలు..



తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండాకు సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ రవికుమార్, వెల్దండ మండల, ఆయా గ్రామాల నాయకులు



కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే

**వెల్దండ, ఆగస్టు 15, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా గురువారం వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శి గిరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, సీఐ కార్యాలయంలో సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కురుమూర్తి, రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు యెన్నం కృష్ణారెడ్డి, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, ఏఓ కార్యాలయం వద్ద ఏఓ మంజుల, విజయడైరీ వద్ద ఎండీ.యాఖుబ్, గిరిజన భవన్ వద్ద పంతులనాయక్, విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఏఈ సూర్యనాయక్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రవికుమార్, సింగిల్‌విండో కార్యాలయం వద్ద వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, బీసీ వసతి గృహం వద్ద వార్డెన్ రామకృష్ణ, ఎస్‌బీఐ బ్యాంక్ వద్ద మేనేజర్ దేవేందర్, మైనార్టీ సంఘం ఆధ్వర్యంలో ఎం.డి.రషీద్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల వద్ద గ్రామాల కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు, యువజన సంఘాల ఆధ్వర్యంలో యువజన అధ్యక్షులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండావిష్కరణ గావించి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామ కృష్ణ, డీటీ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, నాయకులు పర్వత్‌రెడ్డి, సంజీవ్‌కుమార్‌యాదవ్, విజయేందర్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్, పుల్లయ్య, నారాయణ, నాగులునాయక్, కృష్ణ ముదిరాజ్, శ్రీను ముదిరాజ్, జంగయ్యయాదవ్, రమేష్, తదితరులు ఉన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగష్టు 15 ప్రభాతవార్త :** గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సిఐటియు మహబూబ్‌నగర్‌లో అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పలుచోట్ల జాతీయ జెండాను ఎగురవేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యాలయం దగ్గర జాతీయ జెండాను పట్టణ అధ్యక్షులు పడాల వెంకటయ్య ఎగురవేశారు. ఇందులో జిల్లా కార్యదర్శి వరద గాలన్న, గంజి వెంకన్న, జిల్లా అధ్యక్షులు గోనెల రాములు, వరద లక్ష్మయ్య, ఎర్ర వెంకటయ్య పాల్గొన్నారు. మెడికల్ రిప్స్ సంఘం ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా కార్యాలయం దగ్గర జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ప్లంబర్ అసోసియేషన్ దగ్గర సంఘం జిల్లా అధ్యక్షులు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి జెండావిష్కరణ చేశారు. జిల్లా కార్యదర్శి ముక్తార్ఖాన్, అరిఫ్‌ఖాన్, నజీర్, మౌలానా, జహీర్, ఆసిఫ్ పాల్గొన్నారు. టైల్స్ అండ్ గ్రానైట్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం పద్మావతి కాలనీలో జాతీయ జెండాను నల్లవెల్లి కురుమూర్తి ఎగురవేశారు. ఇందులో కార్యదర్శి మహేష్, చంటి, మల్లేష్ పాల్గొన్నారు. బిల్డింగ్ పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. సంఘం గౌరవాధ్యక్షులు ఎన్‌పి వెంకటేష్, సంఘం జిల్లా కార్యదర్శి నసీర్, అధ్యక్షులు సూరి, మాజీ అధ్యక్షులు విశ్వనాథం, శంకర్ పాల్గొన్నారు. హమాలీ సంఘం ఆధ్వర్యంలో గడియారం చౌరస్తాలో జాతీయ జెండాను ఎగురవేశారు. సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, ఎన్‌పి వెంకటేష్, గోనెల ఆంజనేయులు, గోనెల రాజు, గోవర్ధన్, గోకరి నరసింహులు, సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్ పాల్గొన్నారు. మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ యూనియన్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఇందులో ఎర్ర నరసింహులు, విశ్వనాథం, కేశవులు, చంద్రకాంత్, కిల్లెగోపాల్ పాల్గొన్నారు. సిడబ్ల్యూసి గోడౌన్ హమాలీలు జాతీయ ఎండాను ఎగురవేసి స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి హాజరయ్యారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

**గద్వాల ప్రతినిధి ,ఆగష్టు 15, ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలం వల్ల స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఈ సందర్భంగా వారందరిని స్మరించుకుంటూ భారత ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శాంతియుతంగా గాంధీ మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని అధినేత కెసిఆర్ నాయకత్వంలో, పదేళ్ల పాలనలో స్వేచ్ఛ వాయువులను పీల్చుకొని, గణనీయంగా అభివృద్ధిని సాధించి దేశంలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఇది ఇలాగనే కొనసాగాలని కోరుకుంటూ, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గట్టు మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనమంతు క్కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కోఆర్డినేటర్ ప్రేమలత, పల్లయ్య, జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, ప్రేమలత పల్లయ్య, బాసు హనుమంతు, వావిలాల రంగారెడ్డి, గోపాల్ ముదిరాజ, వల్లూరు కిషోర్, రంగు మద్దిలేటి, అతికూరు రహమాన్, టవర్ మగ్బుల్, మోనేష్, అంగడి బస్వారాజు,ఎస్ రాము, శేఖర్, శ్రీ రాములు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ నాయకుడు జహంగీర్ జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తిటౌన్ ఆగష్టు 15 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఎక్స్ వక్స్ ఆస్తుల రక్షణ, కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు జన్మదిన సందర్భంగా గురువారం రాజపేటలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేయించి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ ,మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ,మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,యువ నాయకులు ప్రేమ్నాద్ రెడ్డి, సూర్యవంశం గిరి ,తదితరులు పాల్గొన్నారు. అలాగే వనపర్తి దస్తావేజులేఖర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జహంగీర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో వనపర్తి సబ్ రిజిస్టర్ చంద్రశేఖర్‌రెడ్డి,బండారుకుమారస్వామి,సందరమేష్,ఆంజనేయులుగౌడ్,ఉండే కోటిశ్రీకాంత్ ,పూజారి వెంకటస్వామి ,కృష్ణ గౌడ్ ,మహేందర్‌గౌడ్ ,కార్యాలయ సిబ్బంది ,రఫీక్ కుమార్ ,ప్రవీణ్ ,సత్యనారాయణ, శ్రీకాంత్ అహ్మద్ ,సూరిబాబు ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



తహసిల్దార్ కార్యాలయ ముందు జాతీయ జెండా ఎగురవేస్తున్న దృశ్యం

**బాలానగర్, ఆగష్టు15 ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అధికారులు అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రధానంగా మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాలను చేతపట్టి పుర వీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలపై సంబంధిత అధికారులు, ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాలు ఆలపించారు. మండల కేంద్రంలో తహసిల్దార్‌కార్యాలయం ఆవరణలో తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఎంపిడిఓ విజయలక్ష్మి, ఎన్ఆర్ ఈజిఎస్ కార్యాలయం వద్ద ఏపిఎం రాజశేఖర్ జెండా ఆవిష్కరించారు. అలాగే పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై తిరుపాజీ, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏఓ ప్రశాంత్‌రెడ్డి, గ్రంథాలయ భవనంపై గ్రంథాలయ అధికారిణి లలితమ్మ, పశువైద్యశాల డా. కిరణ్‌కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డా. స్వాతి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షులు శంకర్ నాయక్ జెండాను ఎగురవేశారు.

## హెల్మెట్ ప్రతి ఒక్కరు ధరించాలి:మాజీ సర్పంచ్

**కొత్తకోట ఆగష్టు 15 ప్రభాతవార్త :** ద్విచక్రవాహనాలపై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించాలని మాజీ పరమేష్ అన్నారు. గరువారం కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు మాజీ సర్పంచ్ గాదం రాణి భర్త పరమేష్ హెల్మెంట్‌లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ద్విచక్రవాహనాలపై వేరు వేరు ప్రాంతంలో 4 లుగురు మృతి చెందారని గుర్తు చేశారు. అలాంటి ప్రమాదాలు మరొకరికి జరగకుండా ఉండేందుకు మోటార్ సైకిల్ పై వెళ్లే ప్రతి ఒక్కరు విధిగా హెల్మెంట్ ధరించాలని కోరారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నూతన చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు. హెల్మెంట్ లేని ప్రయాణం నేరం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాకిటి బాలరాజు, బాబు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులకు నివాళ్ళు అర్పించిన ఎంపీ



**గద్వాల ఆగష్టు 15 ,ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అమరవీరులను స్మరిస్తూ సీనియర్ సిటిజన్ ఫోరం మోహన్‌రావు అధ్వర్యంలో అమరవీరులను స్మరిస్తూ నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని స్మృతి వనంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత తిరుపతయ్య, మున్సిపాల్ చైర్మన్ బి.ఎస్ కేశవ్ చేతులమీదుగా మొక్కలు నాటడం జరిగింది. అంతకుముందు అమరవీరుల స్తూపనికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ, అమరవీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుడికి ఆర్థిక సహాయం

**వెల్దండ, ఆగస్టు 15 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి రాము ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. బాల్య మిత్రుడు ప్రమాదానికి గురి కావడంతో తోటి మిత్రులు గురువారం రామును పరామర్శించి రూ.21వేల ఆర్థిక సహాయాన్ని అందించి మెరుగైన వైద్య సేవలు అందించుకోవాలన్నారు. భవిష్యత్తులో కూడా అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మిత్రులు మట్ట చంద్రకాంత్‌గౌడ్, అష్రఫ్, శ్రావణ్, కొండలు, ఆనంద్, వెంకటేష్, కొండలు, నరేష్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## 10వ తరగతి టాపర్స్‌కు నగదు అందజేత...

**వెల్దండ, ఆగస్టు 15 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి 2023-24 సం॥నికి గాను పాఠశాల టాపర్లుగా నిలిచిన రాత్లావత్ సుమన్, సామ శ్రీజలకు గొలుసం కనుకయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు జి.అమర్‌నాథ్‌యాదవ్, మల్లేష్‌యాదవ్‌లు రూ.5వేల చొప్పున నగదుతో పాటు మెమెంటోను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ చేతుల మీదుగా అందించారు. ప్రతి సంవత్సరం టాపర్లుగా నిలిచిన వారికి నగదు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో దానయ్య, చంద్రశేఖర్, రవికిరణ్ తో పాటు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు చదువులో ఉన్నతంగా రాణించాలి

**వెల్దండ, ఆగస్టు 15 ప్రభాతవార్త:** విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో రాణించాలని, విద్య ద్వారానే మంచి గుర్తింపు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు వావిళ్ల సంజీవ్‌కుమార్‌యాదవ్ అన్నారు. వెల్దండ మండలం పోతేపల్లి గ్రామానికి చెందిన వావిళ్ల బాలస్వామి జ్ఞాపకార్థం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు రూ.50వేలతో షూ, ప్యాడ్స్, పెన్నులు, టై, బెల్ట్‌లను బహుకరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వావిళ్ల వెంకటమ్మ, నాయకులు తానేష్‌యాదవ్, యాదగిరి, శ్రీను, సాయిబాబు, లక్ష్మయ్య, బక్కయ్యగౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

## సింగిల్ విండో ఆఫీసులో ఘనంగా వేడుకలు

### పాల్గొన్న పెబ్బేరు సింగిల్ విండో చైర్మన్ గౌని కోదండరామి రెడ్డి

**పెబ్బేర్ ఆగష్టు 15 ప్రభాతవార్త :** పెబ్బేరు మండల కేంద్రంలోని సింగల్ విండో ఆఫీసులో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ గౌని కోదండరామి రెడ్డి మాట్లాడుతూ బానిస సంకెళ్ల నుంచి విముక్తి కల్పించి, మనకు స్వేచ్ఛగా అనుభవించడానికి స్వాతంత్ర్యం అందించి ప్రాణ త్యాగాలు చేసి అమరులైన వారి బలిదానాలను మనస్ఫూర్తిగా స్మరించుకుందాం అని కొనియాడారు. కార్యక్రమంలో ఎద్దుల విజయవర్దన్ రెడ్డి, పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సింగిల్ విండో ఉపాధ్యక్షులు ఆంజనేయులు , సింగిల్ విండో డైరెక్టర్లు, నాగిరెడ్డి, పెద్దింటి చంద్రయ్య, నరసింహ, ఎండి ముస్తాక్ పాబ్బ విజయవర్ధన్ గౌడ్, సిఈఓ లు ఎల్లస్వామి, వెంకటయ్య, చింటు, నిజాం, ఆరిఫ్, మిద్దె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.